# భజగోవిందం



: వ్యాఖ్యాత :

"అభినవ వ్యాస","జ్ఞానప్రపూర్ణ"

శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 95388 58115

# పూజ్య గురుదేవులు



జ్ఞానప్రపూర్ణ

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)**

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట

Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

## To Join **Online Satsang** by Guruji at 7:00 PM DAILY :

**Install Zoom application from playstore in your mobile & use the following details**

**Meeting ID : 3196189131**

**Password : 12345678**




**Please follow the 5 steps shown in 5 images**

## భజగోవిందం

**శ్లో|| భజగోవిందం భజగోవిందం**
**గోవిందం భజ మూఢమతే |**
**సంప్రాప్తే సన్నిహితే కాలే**
**నహినహి రక్షతి డుకృణ్ కరణే || 1**

**భావం:-** భజించు గోవిందుణ్ణి భజించు గోవిందుణ్ణి. ఓ బుద్ధిహీనుడా గోవిందుణ్ణే భజించు. మరణ సమయం ఆసన్నమైనప్పుడు ఈ వ్యాకరణ సూత్రాలు నిన్ను రక్షించవు గాక రక్షించవు.

## ద్వాదశమంజరికాస్తోత్రం

**శ్లో|| మూఢ జహీహి ధనాగమ తృష్ణాం**
**కురు సద్బుద్ధిం మనసి వితృష్ణాం |**
**యల్లభసే నిజకర్మో పాత్తం**
**విత్తం తేన వినోదయ చిత్తం || 2**

**భావం:-** ఓ మూర్ఖుడా! ధనసంపాదన మీద ఆశను విడిచిపెట్టు. మనస్సులో ఆశలు పెట్టుకోకుండా మంచి ఆలోచనలు కలిగి ఉండు. నీ కర్తవ్య కర్మల ద్వారా ఎంత ధనాన్ని సంపాదిస్తావో దానితో సంతోషంగా ఉండు.

**శ్లో|| నారీ స్తనభర నాభీదేశం**
**దృష్ట్వా మాగా మోహావేశం |**
**ఏతన్మాంస వసాది వికారం**
**మనసి విచింతయ వారం వారం || 3**

**భావం:-** స్త్రీల యొక్క వక్షోజ సౌందర్యాన్ని చూచి మోహావేశం చెందవద్దు. అవి నిజంగా మాంసము, క్రొవ్వు మొదలైన అసహ్యకర పదార్థాలతో కూడినవేనని నీ మనస్సులో మళ్ళీ మళ్ళీ విచారణ చేస్తూ ఉండు.

**శ్లో|| నళినీ దళగత జలమతి తరళం**
**తద్వజ్జీవిత మతిశయ చపలం |**
**విద్ధి వ్యాధ్యభిమాన గ్రస్తం**
**లోకం శోక హతం చ సమస్తం || 4**

**భావం:-** తామరాకు మీది నీటిబొట్టు ఎంత చంచలమైనదో ఈ మానవ జీవితం కూడా అంత అస్థిరమైనది. అల్పమైనది. అంతేకాదు ఈ మానవజీవితమంతా రోగాలతోనూ, 'నాది' అనే మమకారంతోను కూడుకున్నట్టిదై సమస్త దుఃఖాలకు ఆలవాలమైనదని తెలుసుకో.

**శ్లో|| యావద్విత్తో పార్జన సక్తః**
**తావన్నిజ పరివారో రక్తః |**
**పశ్చాజ్జీవతి జర్జర దేహే**
**వార్తాంకోఽపిన పృచ్ఛతిగేహే || 5**

**భావం:-** ఎంతవరకు ధనసంపాదన చేయగలుగుతారో అంతవరకే తన వారంతా ప్రేమతో ఉంటారు; దేహం కాస్తా సడలిపోయి, ఏ పనీ చేయగల శక్తిలేని వారైతే ఇక ఇంటిలో ఎవరూ పట్టించుకోరు. కుశల ప్రశ్నలు కూడా వేయరు.

**శ్లో|| యావత్పవనో నివసతి దేహే**
**తావత్ పృచ్ఛతి కుశలం గేహే |**

**గతవతి వాయౌ దేహా పాయే**

**భార్యా బిభ్యతి తస్మిన్ కాయే ||** **6**

**భావం:-** ఎంతవరకైతే ఈ దేహంలో ప్రాణం ఉంటుందో అంతవరకే ఇంటిలోని వారు క్షేమాన్ని అడుగుతారు. శరీరానికి అపాయం కలిగి ప్రాణాలు పోయాయా - ఇక ఆ శరీరాన్ని చూచి భార్య కూడా భయపడుతుంది.

**శ్లో|| బాలస్తావత్ క్రీడా సక్తః**

**తరుణస్తావత్ తరుణీ సక్తః |**

**వృద్ధస్తావత్ చింతాసక్తః**

**పరమే బ్రహ్మణి కోఽపినసక్తః ||** **7**

**భావం:-** బాలుడుగా ఉన్నంతకాలం ఆటపాటల మీద ఆసక్తితో ఉంటాడు. యౌవనంలో స్త్రీలపట్ల ఆసక్తి కలిగి ఉంటాడు; వృద్ధాప్యంలో చింతలతో సతమతమౌతుంటాడు. కాని ఆ పరమాత్మ యందు ఆసక్తిని చూపే వారెవరూ లేరు గదా!

**శ్లో|| కాతే కాంతా? కస్తే పుత్రః?**

**సంసారోఽయమతీవ విచిత్రః |**

**కస్యత్వం? కః కుత ఆయాతః?**

**తత్త్వం చింతయ తదిహభ్రాతః ||** **8**

**భావం:-** నీ భార్య ఎవరు? నీ కుమారుడెవరు? ఈ సంసారం బహు విచిత్రమైనది. నీవు ఎవరవు? ఎవరికి చెందినవాడవు? ఎక్కడి నుండి వచ్చావు? ఓ సోదరా! ఆ తత్త్వాన్ని ఇక్కడే - ఈ దేహంలో ఉండగానే విచారణ చెయ్యి.

**శ్లో॥ సత్సంగత్వే నిస్సంగత్వం**
**నిస్సంగత్వే నిర్మోహత్వం ।**
**నిర్మోహత్వే నిశ్చలతత్వం**
**నిశ్చల తత్వే జీవన్ముక్తిః ॥ 9**

**భావం:-** సత్పురుషులతో సాంగత్యం చేయటం వల్ల ఈ ప్రాపంచిక విషయాల పట్ల సంగభావం తొలగిపోతుంది. దానివల్ల క్రమంగా మనలో ఉన్న భ్రమ లేదా మోహం తొలగిపోతుంది. మోహం తొలగిపోతే మనస్సు భగవంతునిపై చలించకుండా నిలిచిపోతుంది. అలా మనస్సు చలించకుండా భగవంతునిపై నిలిచిపోతే ఇక సమస్త కర్మబంధనాల నుండి విముక్తి లభిస్తుంది. జీవించి ఉండగానే ముక్తి లభిస్తుంది. అదే మోక్షం. జీవన్ముక్తి.

**శ్లో॥ వయసి గతే కః కామ వికారః**
**శుష్కే నీరే కః కాసారః ।**
**క్షీణే విత్తే కః పరివారః**
**జ్ఞాతే తత్త్వే కః సంసారః ॥ 10**

**భావం:-** వయస్సు మళ్ళిపోతే కామవికారాలుండవు. నీరంతా ఇంకిపోయిన తర్వాత సరస్సు ఉండదు. డబ్బు పోయిన తర్వాత పరిచారకులు ఉండరు. అలాగే ఆత్మజ్ఞానం తెలిసి అజ్ఞానం తొలగిపోతే ఇక ఈ జనన మరణ రూప సంసారం అనేది ఉండదు.

**శ్లో॥ మాకురు ధన జన యౌవన గర్వం**
**హరతి నిమేషాత్ కాలః సర్వం ।**
**మాయా మయ మిద మఖిలం బుద్ధ్వా**
**బ్రహ్మపదం త్వం ప్రవిశ విదిత్వా ॥ 11**

**భావం:-** ధనమున్నదని, అనుచరణగణం ఉన్నదని, యౌవనం ఉన్నదని గర్వించకు. ఈ మొత్తం ఒక్క నిముషంలో హరించిపోతుంది. ఈ ప్రపంచం అంతా భ్రమతో కూడుకున్నదని, మాయాజాలమని తెలుసుకొని ఆ పరమాత్మ స్థానాన్ని గ్రహించి అక్కడకు చేరుకో. ఆత్మానుభూతిని చెందు.

**శ్లో|| దిన యామిన్యౌ సాయంప్రాతః**
**శిశిర వసంతౌ పునరాయాతః |**
**కాలః క్రీడతి గచ్ఛత్యాయుః**
**తదపిన ముంచత్యాశావాయుః || 12**

**భావం:-** రాత్రింబవళ్ళు, ఉదయం సాయంత్రాలు, శిశిర వసంతాలు మళ్ళీ మళ్ళీ వస్తుంటాయి, పోతుంటాయి. కాలచక్రం అలా అలా ఆడుకుంటూ వెళ్ళిపోతుంది. ఆయుష్కాలం కూడా అలాగే వెళ్లి పోతుంటుంది. అయినప్పటికీ మానవుడు ఆశ అనే గాలిని మాత్రం వదలడు గాక వదలడు.

**శ్లో|| కాతేకాంతా ధనగత చింతా**
**వాతులకింతవ నాస్తి నియంతా? |**
**త్రిజగతి సజ్జన సంగతి రేకా**
**భవతి భవార్ణవ తరణే నౌకా || 13**

**భావం:-** ఓరి వెర్రివాడా! ఎందుకు నీ భార్య గురించి, ధన సంబంధమైన విషయాల గురించి ఆలోచిస్తావు? అన్నింటిని, అందరిని నియమించే సర్వజ్ఞుడైన ప్రభువు లేడనుకున్నావా? ఈ

ముల్లోకాలలోను చావు పుట్టుకలనే భవసాగరాన్ని దాటటానికి సజ్జన సాంగత్యం అనే దొక్కటే సరియైన నౌక.

## చతుర్దశ మంజరికా స్తోత్రం

శ్లో|| జటిలో ముండీ లుంజిత కేశః
కాషాయాంబర బహుకృత వేషః |
పశ్యన్నపిచన పశ్యతి మూఢః
హ్యుదర నిమిత్తం బహుకృత వేషః || 14

**భావం:-** జటలు ధరించి, గుండు గీయించుకొని, వెంట్రుకలను పీకివేసి, కాషాయవస్త్రాలను ధరించి అనేక వేషాలు వేస్తుంటారు. ఈ వేషాలన్నీ పొట్టకూటి కోసమే గాని వీరు కళ్ళతో చూస్తూ కూడా సత్యాన్ని దర్శించలేని మూర్ఖులు.

శ్లో|| అంగం గళితం పలితం ముండం
దశన విహీనం జాతం తుండం |
వృద్ధోయాతి గృహీత్వా దండం
తదపిన ముంజత్యాశా పిండం || 15

**భావం:-** శరీరం కృశించిపోయింది; తలా నెరసిపోయింది, నోటిలో పళ్ళు ఊడిపోయినవి. ముసలితనం పైబడి కర్ర చేతికొచ్చింది; అయినా సరే ఆశల - కోరికల మూటను మాత్రం వదిలిపెట్టడు.

శ్లో|| అగ్రే వహ్నిః పృష్ఠే భానూ
రాత్రౌ చుబుక సమర్పిత జానుః |
కరతల భిక్ష స్తరుతల వాసః
తదపిన ముంజత్యా శా పాశః || 16

**భావం:-** ఎదురుగా చలిమంట పెట్టుకొని; వీపుపై సూర్యుని కిరణాలు పడేటట్లు కూర్చుని; రాత్రులందు మోకాళ్ళకు గడ్డాన్ని ఆనించుకొని కూర్చుంటాడు. తిండి తినటానికి రెండు అరచేతులు కలిపి దొప్పలాగా చేసుకొని అందులోనే తింటాడు; చెట్టు నీడన ఉంటాడు. అయినా ఆశలు మాత్రం వదలడు.

**శ్లో|| కురుతే గంగా సాగర గమనం**
**వ్రత పరిపాలన మథవా దానం |**
**జ్ఞాన విహీనః సర్వమతేన**
**భజతి న ముక్తిం జన్మశతేన || 17**

**భావం:-** తీర్థయాత్రలను చేయవచ్చు; నోములు, వ్రతాలు, పూజలు చేయవచ్చు; దానధర్మాలు చేయవచ్చు. కాని ఆత్మజ్ఞానాన్ని పొందని వాడు నూరు జన్మలెత్తినా సరే ముక్తిని పొందలేడు అని సర్వమతముల విశ్వాసం.

**శ్లో|| సుర మందిర తరుమూల నివాసః**
**శయ్యా భూతల మజినం వాసః |**
**సర్వ పరిగ్రహ భోగ త్యాగః**
**కస్య సుఖం న కరోతి విరాగః || 18**

**భావం:-** దేవాలయాల్లోనూ, చెట్ల మొదళ్ళలోనూ నివశిస్తూ, కటిక నేలమీద పడుకుని నిద్రిస్తూ, చర్మాన్ని వస్త్రంగా ధరిస్తూ, దేనినీ గ్రహించకుండా - ఏమీ కావాలని కోరుకోకుండా అన్ని భోగాలను విడిచిపెట్టిన ఏ విరాగికి సుఖం లభించదు? తప్పకుండా సుఖాన్నే పొందుతాడు.

**శ్లో|| యోగరతోవా భోగరతోవా**

**సంగరతోవా సంగ విహీనః |**

**యస్య బ్రహ్మణి రమతే చిత్తం**

**నందతి నందతి నందతి ఏవ || 19**

**భావం:-** ఒకడు యోగిగా జీవించవచ్చు, భోగిగా జీవించవచ్చు; ఈ ప్రపంచంలో అందరితో కలిసి మెలిసి జీవించవచ్చు. లేదా దీనికి దూరంగా ఏకాంతంగా అయినా జీవించవచ్చు. కాని ఎవరైతే తమ మనస్సును బ్రహ్మతత్త్వమునందే నిలిపి, తమను తాము బ్రహ్మముగా భావిస్తూ ఉంటారో అట్టివారే ఆనందిస్తుంటారు. ముమ్మాటికి అట్టివారికే ఆనందం.

**శ్లో|| భగవద్గీతా కించి దధీతా**

**గంగాజల లవకణికా పీతా |**

**సకృదపి ఏన మురారి సమర్చా**

**క్రియతే తస్య యమేన నచర్చా || 20**

**భావం:-** ఎవరైతే భగవద్గీతను కొంచమైనా అధ్యయనం చేస్తారో, గంగాజలాన్ని కొద్దిగానైనా త్రాగుతారో, కొద్దిగానైనా శ్రీకృష్ణుని పూజిస్తారో అట్టివారికి యమునితో వివాదం ఉండదు.

**శ్లో|| పునరపి జననం పునరపి మరణం**

**పునరపి జననీ జఠరే శయనం |**

**ఇహ సంసారే బహు దుస్తారే**

**కృపయాఽపారే పాహి మురారే || 21**

**భావం:-** మళ్ళీ మళ్ళీ పుట్టటం; మళ్ళీ మళ్ళీ చావటం; మళ్ళీ మళ్ళీ తల్లి గర్భంలో ప్రవేశించి అక్కడ ఉండటం- ఈ అంతులేని సంసార జనన మరణ చక్రబంధం నుండి తప్పించుకోవటం ఎంతో కష్టమైన పని. కనుక ఓ కృష్ణా! దయచేసి మమ్ములను రక్షించు.

**శ్లో|| రథ్యా చర్పట విరచిత కంథః**
**పుణ్యా పుణ్య వివర్జిత పంథః |**
**యోగీ యోగ నియోజిత చిత్తః**
**రమతే బాలోన్మత్తవ దేవః || 22**

**భావం:-** దారిలో దొరికే గుడ్డ పీలికలతో తయారైన గోచిని ధరించిన వాడై, ఇది పుణ్యమనీ, అది పాపమనీ ఏ మాత్రం ఆలోచించక, నిరంతరము మనస్సును యోగమునందే నిలిపిన యోగిపుంగవుడు ఈ లోకంలో బాలునిలాగా, పిచ్చివానిలాగా ప్రవర్తిస్తూ ఉంటాడు.

**శ్లో|| కస్త్వం కోఽహం కుత ఆయాతః**
**కామే జననీ కోమే తాతః |**
**ఇతి పరిభావయ సర్వమసారం**
**విశ్వం త్యక్త్వా స్వప్న విచారం || 23**

**భావం:-** నీవెవరు? నేనెవరు? ఎక్కడి నుండి వచ్చాను? నా తల్లి ఎవరు? నా తండ్రి ఎవరు? ఇదీ నీవు విచారణ చేయవలసినది. ఈ ప్రపంచం సారహీనమైనది; కేవలం కలలో కనిపించు దృశ్యం లాంటిదే అని దీనిని విడిచిపెట్టు.

**శ్లో|| త్వయి మయి చాన్యత్రైకో విష్ణుః**
**వ్యర్థం కుప్యసి మయ్య సహిష్ణుః |**

**భవ సమ చిత్తః సర్వత్ర త్వం**

**వాంఛస్య చిరాద్యది విష్ణుత్వం ॥ 24**

**భావం:-** నీలోను, నాలోను, ఇతరులలోను అందరిలోను ఉన్నది ఏకమైన సర్వవ్యాపక చైతన్యమే. సహనం లేని వాడివి గనుక నాపై కోపగించుకుంటున్నావు. నీవు బ్రహ్మత్వమును (మోక్షమును) పొందగోరితివా! అంతటా - అన్ని వేళలా సమబుద్ధిని కలిగి ఉండు.

**శ్లో॥ శత్రౌ మిత్రే పుత్రే బంధౌ**

**మాకురు యత్నం విగ్రహ సంధౌ ।**

**సర్వ స్మిన్నపి పశ్యాత్మానం**

**సర్వత్రో త్సృజ భేదా జ్ఞానం ॥ 25**

**భావం:-** శత్రువు గాని, మిత్రుడు గాని, పుత్రుడు గాని, బంధువు గాని - వీరి పట్ల శతృత్వమో, స్నేహమో చేసే యత్నం మానుకో. అందరిలోను ఆత్మను చూస్తూ బేధభావాన్ని అన్ని సందర్భాలలోను విడిచిపెట్టు.

**శ్లో॥ కామం క్రోధం లోభం మోహం**

**త్యక్త్వాఽఽత్మానం పశ్యతి సోఽహమ్ ।**

**ఆత్మజ్ఞాన విహీనః మూఢాః**

**తేపచ్యంతే నరక నిగూఢాః ॥ 26**

**భావం:-** కోరిక, కోపం, లోభం, భ్రాంతి - వీటన్నింటినీ విడిచిపెట్టిన సాధకుడు "ఆ పరమాత్మను నేను" అనే సత్యాన్ని దర్శిస్తాడు. ఆత్మజ్ఞానం లేనివారు మూఢులు. అట్టివారు ఈ సంసార జనన, మరణ చక్రం అనే నరకంలో బంధించబడి హింసింపబడతారు.

**శ్లో|| గేయం గీతా నామ సహస్రం**
**ధ్యేయం శ్రీపతి రూప మజస్రం |**
**నేయం సజ్జన సంగే చిత్తం**
**దేయం దీన జనాయచ విత్తం || 27**

**భావం:-** భగవద్గీత, విష్ణు సహస్రనామములను గానం చెయ్యాలి. ఎల్లప్పుడూ శ్రీ మహావిష్ణువు యొక్క రూపాన్ని ధ్యానించాలి. సజ్జన సాంగత్యంలో మనస్సును నడపాలి. దీనులైన వారికి ధనాన్ని దానం చేయాలి.

## శ్రీ శంకరాచార్యకృత ముగింపు శ్లోకములు

**శ్లో|| సుఖతః క్రియతే రామా భోగః**
**పశ్చాద్ధంత శరీరే రోగః |**
**యద్యపి లోకే మరణం శరణం**
**తదపి న ముంజతి పాపాచరణం || 28**

**భావం:-** సుఖాన్ని పొందాలని స్త్రీ, పురుషులు రతి కార్యంలో నిమగ్నమవుతారు. దాని కారణంగా శరీరం రోగాల పాలవుతుంది. చివరకు మరణం అనేది ఎవరికీ తప్పనిదే. అయినా సరే మానవుడు పాప కార్యాలను వదలనే వదలడు.

**శ్లో|| అర్థ మనర్థం భావయ నిత్యం**
**నాస్తి తతః సుఖ లేశః సత్యం |**
**పుత్రాదపి ధనభాజాం భీతిః**
**సర్వత్రైషా విహితా రీతిః || 29**

**భావం:-** డబ్బు దుఃఖాన్నిస్తుందని ఎల్లప్పుడూ గుర్తించుకో. దానివల్ల కొంచెం సుఖం కూడా లేదు అనే మాట సత్యం. ధనవంతునికి తన కుమారుని వల్ల కూడా భయమే. అన్నిచోట్ల డబ్బు యొక్క పద్ధతి ఇంతే.

**శ్లో|| ప్రాణాయామం ప్రత్యాహారం**
**నిత్యా నిత్య వివేక విచారం |**
**జాప్య సమేత సమాధి విధానం**
**కుర్వవధానం మహదవ ధానం || 30**

**భావం:-** క్రమపద్ధతిలో శ్వాసను నియమించటం; విషయాల నుండి మనస్సును వెనుకకు మళ్లించటం; నిత్య వస్తువేదో అనిత్య వస్తువేదో నిరంతరం బుద్ధితో విచారణ చేయటం; జపంతో కూడుకొన్న ధ్యాననిష్ఠను సాగించి సర్వ సంకల్పాలను విడిచిపెట్టటం అనే సాధనలను ఎంతో జాగ్రత్తగా అనుష్ఠించు.

**శ్లో|| గురుచరణాంబుజ నిర్భర భక్తః**
**సంసారా దచి రా ద్భవ ముక్తః |**
**సేంద్రియ మానస నియమాదేవం**
**ద్రక్ష్యసి నిజ హృదయస్థం దేవం || 31**

**భావం:-** గురుచరణ కమలములనే సర్వస్వంగా భావించిన భక్తుడా! నీ ఇంద్రియాలను, మనస్సును నిగ్రహించటం ద్వారా మాత్రమే ఈ చావు పుట్టుకలతో కూడిన సంసార సముద్రం నుండి ముక్తుడవై, నీ హృదయంలోనే ఉన్న పరమాత్మ సాక్షాత్కారాన్ని పొందెదవు గాక!

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 98862 65225**

**Audio CD, Video DVD, Book, E-Book, Pen Drive, External HDD రూపములలో అందుబాటులో గలవు**

*I. మహాభారతం :* ఆదిపర్వం, సభాపర్వం, వనపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం, ద్రోణపర్వం, ...; జీవనసత్యాలు, ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది, కర్ణుడు, ప్రశ్నలు - సమాధానములు; శాంతిపర్వం విశేషాలు :

*II. ఆధ్యాత్మిక గ్రంథములు :* కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, ప్రశ్నలు - సమాధానములు;

*III. ప్రకరణ గ్రంథములు :* తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి, నిర్వాణషట్కం

*IV. శ్రీమద్భగవద్గీత : 1-18* అధ్యాయములు

*V. ఉపనిషత్తులు :-* ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, జాబాలి, సౌభాగ్యలక్ష్మీ, సరస్వతీరహస్య, బహ్వృచ, ముక్తిక మొ||వి.

*VI. భక్తి:* శ్రీమద్భాగవతం, శ్రీనారద భక్తి సూత్రములు, శ్రీకృష్ణ అష్టోత్తర శతనామావళి- గజేంద్ర మోక్షం, కుచేలోపాఖ్యానం.

*VII. బ్రహ్మసూత్రములు :* శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు

*VIII. గురువు :* గురువు యొక్క అవసరము, ఆషాడ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం, గురుగీత

*IX. సాధనలు :* పరమార్థ సాధనలు, సమాధి అభ్యాసం

*X. ఇతర గ్రంథములు :* మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్థ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సోऽహం భావన ద్వారా ముక్తి, వినాయక చవితి, విఘ్నేశ్వర గాథ వెనుక ఆధ్యాత్మిక రహస్యం, దసరా పండుగ వెనుక ఆంతర్యం.

*XI. మరెన్నో ఇతర గ్రంథములు*

**Contact : +91 80085 39770 / +91 98862 65225**

# WEBSITE నిర్వాహకులు





**D N V S ప్రవీణ్ & D రజని : 9538858115 బెంగుళూర్**

# మావద్ద లభించు గ్రంథములు

1. కర్మసిద్ధాంతం, మంత్రపుష్పం, మరి 4 రచనలు ..........150/-
2. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'భజగోవిందం'..............100/-
3. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'తత్త్వబోధ' ............ 200/-
4. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'ఆత్మబోధ' ............... 250/-
5. శ్రీ ఆది శంకరాచార్యులవారి 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం'... 100/-
6. భగవాన్ శ్రీ రమణమహర్షులవారి 'ఉపదేశసారం' ........150/-
7. సదాశివ బ్రహ్మేంద్ర స్వాములవారి 'ఆత్మవిద్యావిలాసం'.. 100/-
8. శ్రీ నారదభక్తి సూత్రములు .......................... 200/-
9. శంకరాచార్యులవారి 'వివేకచూడామణి' (8 గ్రంథముల సెట్) 1200/-
10. శ్రీమద్భగవద్గీత (18 గ్రంథముల సెట్) .............. 2000/-
11. ఈశావాస్యోపనిషత్తు ................................ 100/-
12. కేనోపనిషత్తు ....................................... 100/-
13. కఠోపనిషత్తు ....................................... 350/-
14. ముండకోపనిషత్తు .................................. 200/-
15. మాండూక్యోపనిషత్తు ............................... 200/-
16. కైవల్యోపనిషత్తు .................................. 150/-
17. ముక్తికోపనిషత్తు ................................... 300/-
18. బ్రహ్మసూత్రములు (2 గ్రంథముల సెట్) .............. 500/-
19. గీతమాలిక ..........................................150/-
20. శ్రీగురుగీత (3 గ్రంథముల సెట్)...................... 600/-

**మొత్తం 47 గ్రంథములు (postal charges) తో కలిపి – 7,800/-**